# విద్య

- ☆ 2006-07 విద్యా సం॥లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఉత్తీర్ణతలో రాష్ట్రంలో 59.16% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో నల్లగొండ జిల్లా 22వ స్థానము పొందినది.
- ☆ జిల్లా అక్షరాస్యత శాతము ... 57.84%
- ☆ నూతనముగా ప్రారంభించిన ప్రాథమిక పాఠశాలలు ... 120
- ☆ డిఎస్సీ-2006 - నూతనముగా నియమించుటకు మంజూరైన ఉపాధ్యాయ పదవులు ... 875
- ☆ 2007-08లో నియమించుటకు ఎంపిక చేసిన విద్యా వాలంటీర్లు ... 3800
- ☆ 2006-07లో పంపిణీ చేసి ఉచిత పాఠ్యపుస్తకముల సంఖ్య ...32,56,691

1,94,000 మంది నిరక్షరాస్యులను మొదటిదఫా చదువువెలుగు కార్యక్రమము క్రింద అక్షరాస్యులుగా మార్చడం జరిగింది.

18 రెసిడెన్షియల్ పాఠశాలల ప్రారంభం.

డిపెప్ & ఎస్.ఎస్.ఏ. పథకము క్రింద 2431 భవనాలకు గాను రూ. 20.61 కోట్లతో 1811 భవనాలు పూర్తి చేసుకోవడం జరిగింది.

## మధ్యాహ్న భోజన పథకం

- ☆ ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలు ........ 3,069
- ☆ లబ్ధిపొందుతున్న విద్యార్థులు ........ 2,76,526
- ☆ ఎంపిక చేసిన కార్యక్రమ అమలు సంఘాలు ........ 3031
- ☆ 2007-08 సం.నకు మంజూరైన మొత్తం (త్రైమాసిక) ........ రూ. 2.40 కోట్లు
- ☆ ముద్రించి పంపిణీచేసిన రేషన్ కార్డులు (పాఠశాలలకు) ........ 3,069 పాఠశాలలకు
- ☆ అందించిన గ్యాస్ కనెక్షన్‌లు ........ 830
- ☆ వంటశాల నిర్మాణానికి ఖర్చు ........ రూ. 1.00 కోట
- ☆ అదనపు వంటశాలల నిర్మాణానికి మంజూరైన మొత్తం ........ రూ. 8.62 కోట్లు
- ☆ అదనంగా కావలసిన మొత్తం ........ రూ. 5.00 కోట్లు

# సర్వ శిక్షా అభియాన్ చేపట్టిన కార్యక్రమాలు

- **బడిబాట :** బడిబయటి పిల్లల కోసం తేది 4-6-2007 నుండి 18-6-2007 వరకు బడిబాట కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5 సంIIరాలు నిండిన 10733 బాలలను గుర్తించి 5036 బాలలను 1వ తరగతిలో ప్రవేశము కల్పించినాము. మిగిలిపోయిన బాలలను రెగ్యులర్ పాఠసాలల్లో, 154 ప్రయత్నామ్నాయ పాఠశాలల్లో, 3 వెలుగు పాఠశాలలల్లో మరియు 9 కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలల్లో నమోదు చేయుటకు కృషి చేయనైనది.

**బాలల వివరాలు:**

| 6-14 సం.ల బాలల సంఖ్య | | | 6-14 సం.ల బాలల నమోదు | | | 6-14 సం.ల బడిబయట ఉన్న బాలలు | | |
|---|---|---|---|---|---|---|---|---|
| బాలురు | బాలికలు | మొత్తం | బాలురు | బాలికలు | మొత్తం | బాలురు | బాలికలు | మొత్తం |
| 298018 | 275947 | 573965 | 295739 | 272529 | 568268 | 2279 | 3418 | 5697 |

- బడిబయట ఉన్న బాలలను నమోదుచేయుటకు ఆర్.బి.సి.లను ప్రారంభించబడును.
- **పాఠశాల వివరాలు :**

| ప్రాథమిక పాఠశాలలు | ప్రాథమికోన్నత పాఠశాలలు | ఉన్నత పాఠశాలలు | మొత్తం |
|---|---|---|---|
| 2522+282=2804 | 395+213=608 | 611+305=916 | 4328 |

- **రెగ్యులర్ పాఠశాలలు** ఏర్పాటుచేయుటకు వీలుకాని ఆవాసా ప్రాంతములో విద్యా సౌకర్యాలు కల్పించుటకు ప్రత్యామ్నాయ పాఠశాలలు ఏర్పాటు చేయనైనది.
- రెగ్యులర్ పాఠశాలలో వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయులు లేక మూతపడే పాఠశాలలన్నింటికి విద్యావాలెంటీర్లను నియమించనైనది.
- **ఇన్నోవేటివ్ యాక్టివిటీస్ :** 3 సంIIల నుండి 5 సంIIల బాలలకు విద్య పెంపొందించుట కొరకు అంగన్‌వాడి లేని నివాస ప్రాంతాల్లో 2007-08 సంIIలో ఇ.సి.ఇ.సి. కేంద్రాలు నిర్వహించుటకై కృషి చేయనైనది.
- **ఉపాధ్యాయ స్థానాలు:-** ఖాళీగా ఉన్న పాఠశాలలో కూడా 1:40 నిష్పత్తి చొప్పున విద్యా వాలెంటీర్లను నియమించనైనది.
- **పిల్లల అభ్యనాభివృద్ధి కార్యక్రమము:** 2007-08 విద్యా సంవత్సరం కూడా పిల్లల అభ్యనాభివృద్ధి కార్యక్రమాన్ని 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహించనున్నాము. ఇందుకొరకుగాను 59 మండలాలల రిసోర్స్ బృందాలకు వేసవిలో 3 రోజులు శిక్షణ పూర్తి చేసినాము. "డి" గ్రేడు పాఠసాలల్లో 118 పాఠసాలలను రీడ్ కార్యక్రమము క్రింద నిర్వహిస్తున్నాము. జూలై మాసం రెండవ వారంలో పూర్తిచేసి, పాఠశాల పర్యవేక్షణ పెంచి ఈ విద్యా సంవత్సరం అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని కృషి చేయుచున్నాము.
- **మదర్సా ఉర్దూ :** 21 మదర్సాలలో చదువుతున్న పిల్లలకు ఉర్దూతో పాటు ఆంగ్లము, లెక్కలు, సైన్స్ తదితర సబ్జెక్టులను బోధించడానికి వీలుగా తోడ్పాటు, సహకారాన్ని అందించడం జరిగినది మరియు మదర్సాలలో చదువుతున్న పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని, ఉచిత పాఠ్య పుస్తకములు సరఫరా చేయుటకు ప్రవేశపెట్టనైనది.
- **సివిల్ వర్క్స్ :-** 2006-07 సంవత్సరములో 587 పాఠశాల భవన నిర్మాణములు చేయుటకై మంజూరు చేయబడిన వాటికి, అదనపు తరగతి గదుల యూనిట్ విలువ తరగతి గదికి రూ. 1.90 లక్షల నుండి రూ. 2.20 లక్షలు, రెండు తరగతి గదులకు రూ. 3.65 లక్షల నుండి రూ. 4.20 లక్షలు మంజూరు చేయబడినది.
- 2007-08 సంవత్సరమునకు ఏ.డబ్ల్యు.పి.&బి ప్రకారము బడ్జెటు ఆమోదమునకై సమర్పించనబడినది. కాని నేటి వరకు అనగా 2007-08 సంవత్సరమునకు బడ్జెటు ఆమోదము పొందబడలేదు.